క్లుప్తంగా

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షుడు



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న శంకర్‌నాయక్

మిర్యాలగూడ : డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ సోమవారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆయన వెంట నాయకులు గాజుల శ్రీనివాస్, బాలునాయక్, జనార్దన్, రాంబాబునాయక్ తదితరులు ఉన్నారు.

4న మండల సర్వసభ్య సమావేశం

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 4న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఆజ్మీరా దేవిక సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

త్రిపురారం : వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ వీరశేఖర్ హెచ్చరించారు. ఆదివారం రాత్రి మండల కేంద్రంలో సిబ్బందితో కలిసి ఆయన డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 5గురిపై కేసు నమోదు చేసినట్లు సోమవారం వెల్లడించారు. ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

5నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా మారమ్మ యూత్ ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మారమ్మ యూత్ సభ్యులు సోమవారం తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వివరాలకు 96404 19846, 90005 82875ను సంప్రదించాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి సోమవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అతడి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మర్ల అనీల్‌రెడ్డి, విజయ్, సైదులు ఉన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మిర్యాలగూడ : నూతన సంవత్సర వేడుకలను సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి ప్రజలకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, నాయకులు సజ్జల రవీందర్ రెడ్డి, జంగిలి లింగయ్యయాదవ్, గార్లపాటి శేఖర్ రెడ్డి, చలమల్ల రామకృష్ణారెడ్డి, చెరుకూరి కోటేశ్వర్ రావు, మీసాల సైదులు, కుమ్మరి శ్రీకాంత్, సతీష్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మండల వ్యాప్తంగా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ముందు రంగురంగులతో ముగ్గులు వేశారు. 2023కు వీడ్కోలు పలికి 2024 స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలో మిర్యాలగూడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత తన నివాసంలో సోమవారం న్యాయవాదులతో కలిసి నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి



మిర్యాలగూడటౌన్ : న్యాయవాదులతో కలిసి కేక్ కట్ చేస్తున్న జడ్జి స్వర్ణలత

శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, గేమ్స్ సెక్రటరీ కొంక వెంకన్న, ప్రభుత్వ న్యాయవాది ఉన్నం సత్యనారాయణ, న్యాయవాదులు మేక కుమార్‌రెడ్డి, కామేశ్వర్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రసాద్, ఉమాశంకర్‌రెడ్డి, ఉమాశంకర్, సుష్మిత, భూపతిరెడ్డి తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

హాలియా : అనుముల మండలంతో పాటు హాలియా మున్సిపాలిటీలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్‌లు కట్ చేసి పంపిణీ చేసుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జానారెడ్డిని కలిసిన వర్రె వెంకటేశ్వర్లు

రాష్ట్ర సమాచార మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన జానారెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువత, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కాగా పలువురు స్థానికులు నిర్వహించిన వేడుకల్లో ఎస్ఐ వీరబాబు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రమావత్ తులసిరాంనాయక్, ఊట్కూరి వేమన్‌రెడ్డి, కోట్ల జగదీశ్, చంద్రమౌళి, ఎండీ.జమాల్, గిరి తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి : నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ వీరబాబు



మిర్యాలగూడ : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు గాయం ఉపేందర్‌రెడ్డి



హాలియా : జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వర్రె వెంకటేశ్వర్లు

అయోధ్య రామాలయ అక్షింతల పంపిణీ



మిర్యాలగూడ టౌన్ : అయోధ్య అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు



త్రిపురారంలో రామాలయ అక్షింతలు ఇంటింటికీ పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలను సోమవారం పట్టణంలోని పలువార్డుల్లో ఆ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గుడూరు శ్రీనివాస్‌రావు, గంజి సుధాకర్, గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, అంకినపల్లి సుధాకర్, చెరుపల్లి కరుణాకర్, నాంపల్లి రాము కుమార్, కిరణ్‌రాజ్, ప్రీతంరాజు తదితరులున్నారు.

రెడ్డికాలనీలో పంపిణీ..

అయోధ్యలోని శ్రీరామాలయం నుంచి వచ్చిన అక్షింతలను సోమవారం పట్టణంలోని రెడ్డికాలనీలో గల శ్రీకోదండ రామాలయ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, కోదండ రామాలయం ఉత్సవ సమితి నిర్వాహకులు రేపాల పురుషోత్తంరెడ్డి, కిరణ్‌కుమార్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మందడి రవీందర్‌రెడ్డి, అయ్యప్ప గురుస్వాములు కోదాల జానకిరాంరెడ్డి, దేశిడి కిశోర్‌రెడ్డి, యాదిరెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, చీట్ల శ్రీనివాస్, అనంత సాయి, రంగారావు, నీలకంఠం రాము, అని రుధ్ రెడ్డి, రాజశేఖర్ ఉన్నారు.

అశోక్‌నగర్‌లో..

పట్టణంలోని అశోక్‌నగర్‌లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను కాలనీకి చెందిన పలువురు సోమవారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెరుపల్లి చంద్రమౌళి, కస్తూరి బాలకిషన్, వంగాల జగన్‌మోహన్‌రెడ్డి, గుండా సత్యనారాయణ, చెరుపల్లి మురళి, శ్రీనివాస్ తదితరులున్నారు.

త్రిపురారం : శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలను త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి మండల కేంద్రంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 15వరకు గ్రామంలో ప్రతి ఇంటికి అక్షింతలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయ పూజారి జీడికంటి నరేంద్రచార్యులు, వల్లపురెడ్డి జాన్‌రెడ్డి, కర్ర జానకిరాంరెడ్డి, అనుముల చలపతిరెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, మల్లిఖార్జున్, వేణు, హరీష్, మహేష్, సిద్ధార్థ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తా



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని, ఈ భవనంలో అన్నీ వర్గాల వారికి స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలకు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శాత జయలక్ష్మీ జలందర్‌రెడ్డి, వంగాల నిరంజన్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్‌రెడ్డి, పాప చెన్నారెడ్డి, మన్నెం బుచ్చిరెడ్డి, పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, నామిరెడ్డి నర్సింహారెడ్డి, పాశం నర్సింహారెడ్డి, లక్ష్మారెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి తదితరులున్నారు.

ప్రతి ఒక్కరూ మానవత్వం చాటుకోవాలి

హాలియా : ప్రతిఒక్కరూ మానవత్వం చాటి సాటి మనుషులకు సాయం అందించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హాలియా అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక 'అక్షర కిరణం' మానసిక వికలాంగుల ఆనంద నిలయం ఆశ్రమానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి వాసుదేవుల పుల్లారెడ్డి, ట్రెజరర్ తుమురుగోటి రామలింగయ్య, అసోసియేటెడ్ అధ్యక్షుడు జవ్వాజి వెంకటేశ్వర్లు, వైస్‌ప్రెసిడెంట్ అనిమిరెడ్డి, అక్షర కిరణం ఆనంద నిలయం నిర్వాహకులు మేదరి కిరణ్‌కుమార్, కేర్‌టేకర్ మమత తదితరులు ఉన్నారు.

బైక్‌ను ఢీకొట్టిన బొలేరో.. వ్యక్తి మృతి



శ్రీనివాస్ (ఫైల్)

కొండమల్లేపల్లి: నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని బైక్‌పై ఇంటికి తిరిగి వెళ్తున్న వ్యక్తిని బొలేరో వాహనం ఢీకొట్టడంతో మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరిగింది. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని 12వ వార్డులో నివాసముంటున్న గంజి శ్రీనివాస్(49), ధనలక్ష్మి దంపతులు స్థానికంగా అంబికా జనరల్ స్టోర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె సంతానం. శ్రీనివాస్ ఆదివారం తన స్నేహితులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు బైక్‌పై దేవరకొండకు వెళ్లాడు. సోమవారం తెల్లవారుజామున 3గంటల సమయంలో తిరిగి కొండమల్లేపల్లికి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో పెద్ద దర్గా వద్ద మల్లేపల్లి నుంచి దేవరకొండ వైపు వస్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య ధనలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : కంచర్ల



సైదులుకు బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మాడుగులపల్లి : కార్యకర్తలకు అన్నివిధాలా అండగా ఉంటానని, ఎవరూ అధైర్య పడొద్దని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన సింగం జానమ్మ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో ఆమెకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో పార్టీ తరఫున మంజూరైన రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును సోమవారం జిల్లా కేంద్రంలో మృతురాలి భర్త సైదులుకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కొత్తగూడెం సర్పంచ్ శివ, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జానయ్య, నవీన్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం అందజేత



విరాళం అందిస్తున్న కరుణాకర్‌రావు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామంలో గల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గోపుర నిర్మాణానికి కాంగ్రెస్ జిల్లా నాయకుడు వెల్గపూరి కరుణాకర్‌రావు రూ.లక్షా 16వేలు విరాళం సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో పలు దేవాలయాల అభివృద్ధికి విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, దీంతో మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సప్తమి వార్షికోత్సవం



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

డిండి : మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సప్తమి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహ దేవతాహోమం, పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. అదే విధంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమార్చన వంటి పూజా కార్యక్రమాలు చేసి భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీపతిరావు, కృష్ణ, శ్రీను, వెంకటయ్య, మల్లేష్, రామస్వామి, రాంబాబు, వెంకటేష్, రామస్వామి, దుర్గాప్రసాద్, రమేష్, పద్మ, శ్రీదేవి, రాధిక, అమృత, లావణ్య, సుధా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నాగార్జునసాగర్ : నూతన సంవత్సరం సందర్భంగా పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో సోమవారం పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలకు వచ్చిన భక్తులకు పైలాన్‌కాలనీలోని కృష్ణానదీతీరంలో గల శివాలయం ఘాట్ వద్ద స్థానిక కౌన్సిలర్లు మోహన్ రావు, అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, పగడాల నాగరాజు, ఉంగరాల శ్రీను, పరమేశ్, శివ, రాజు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని భక్తులు పలు ఆలయాల్లో సోమవారం పూజలు నిర్వహించారు. పట్టణంలోని వినాయక ఆలయం, బోటెక్ శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయంతో పాటు పాత శివాలయంలో భక్తులతో కిటకిటలాడింది.